## కథానిక

# సముద్రం

శ్రీ జయంతి శ్రీరామమూర్తి

"అలా బాధపడితే ఎలాగ చెప్పు తలనొప్పో, కడుపునొప్పో చెప్పాలిగాని డాక్టర్ని తీసుకురానా?" అన్నాడు రామనాథం కామేశ్వరి చలించలేదు అలాగే మంచంమీద పడుకుని వెక్కి వెక్కి ఏడుస్తోంది రామనాథానికేం పాలుపోవడంలేదు రాత్రిపదకొండయింది ఊరంతా మాటుమణిగిపోయింది "ఇప్పుడు వెళ్లినా ఆ డాక్టరు ఓ పట్టాన వస్తాడో, రాడో, ఇంతకీ ఏం బాధో తేల్చవాయె" అని పైకంటూ 'ఈ సంసారం ఎలాగ ఈదాలిరా భగవంతుడా' అని లోపల సణుక్కుంటూ ఆమె ప్రక్కనే మంచం మీద కూలబడ్డాడు ఆమె అలాగే బాధ పడుతూంది తలదిండ్లు కన్నీటితో తడిసిపోయేయి భర్త ఊరుకోలేక "నా మాట విను అర్ధరాత్రి అవుతోంది పాపం, రాణి కూడా ఎలాగ బిక్కు బిక్కు మంటూ చూస్తోందో చూడు ఇంతకీ నేనేం చేసేనని నీకీ విచారం" అన్నాడు కామేశ్వరి ప్రక్కకు తిరిగి "నేను బ్రతికివున్నాననే నాకు విచారం" అంది రామనాథం మనస్సు కొంచెం శాంతించింది ఆమెకేమీ జబ్బులేదనీ, ఇదంతా ఖండిత నాయికా లక్షణమేననీ రూఢిచేసుకున్నాడు అయినా 'ఆ పల్లెటూరు ఘటాన్ని' సంతృప్తిపరచాలని, "రామ, రామ! అలా గనరాగు—అర్ధరాత్రి వేళ, నువ్వు నా ప్రేయసివి నా గృహలక్ష్మివి" అంటూ ఆమె భుజంమీద చెయ్యివేసేడు ఆమె శాంతించలేదు సరిగదా, అతని చేతిని ప్రక్కకునెట్టి, "అవును చదువురాని చట్టుబండను వంటలక్కను ముసలమ్మను" అంది అతను తెలిసో తెలీకో ఎప్పుడో అన్న మాటలు తిరిగి అప్పచెబుతూ రామనాథానికేం తోచడంలేదు ఓ ప్రక్క సినీమా చూసి వచ్చిన బడలిక, ఓమూల చిన్నపిల్ల రాణి నిద్రపోలేదని జాలి, ఓవైపు భార్యారత్నం అలకకారణ మేమిటని ఆందోళన అతన్ని క్రుంగతీస్తున్నాయి మళ్ళీ ఆమె భుజంమీద చెయ్యివేస్తూ ఏదో చెప్పబోయేడు ఆమె అదరిపడి "నన్ను ముట్టుకోవద్దు దూరంగా వుండండి" అంది ఈ అదురుపాటు చూసి ప్రక్క మంచంమీద పడుకుని చూస్తున్న రాణి లేచి కూర్చుంది రామనాథం కూతురు ప్రక్క చేరి "లబ్బో రాణీ! ఏం నిద్రరావడం లేదమ్మ!" అంటూ ఆమె ప్రక్కనే వోరిగాడు రాణికి ధైర్యం కలిగి తిరిగిపడుకుంది రామనాధ మామెను చూసి "ఈ వేళ స్కూల్లో ఏంపాఠం చెప్పేరు" అన్నాడు ఆమాట లామె వినిపించుకోలేదు కాని, అతని చొక్కా గుండీలు తడుముతూ "అయితే-జీవితం సినీమాలో మీ ప్రక్కన కూర్చుందే ఆవిడెవరు?' అంది రామనాథం త్రుళ్లిపడ్డాడు "ఏం మీరూ వచ్చారా, సినీమాకి" అన్నాడు పసిపిల్ల నిజం చెప్పేసింది "అమ్మ, నేనూ, కాంతమ్మగారూ వచ్చేము మేం బెంచీల మీద వున్నాం మధ్యలో ఓసారి లైట్లు వెలిగేయి చూసేరూ, అప్పుడు చూసేం మిమ్మల్ని ఆ గళ్లచీరావిడ యెవరు?" అంది రాణి ఆరేళ్ల పిల్ల అలాగ అడిగితే ఏంచెప్పాలో అతనికి తోచలేదు కామేశ్వరి కోపకారణ మేమిటో అతనికి అర్థమయింది 'అయినా ఆమెకింత అనూయ యెందుకు నామీద' అనే అభిమానం ఆవేశించింది రామనాథాన్ని

పిల్లవేపు తిరిగి "ఆవిడ మీ అత్తయ్య" అన్నాడు రామనాథం కామేశ్వరి లేచి "అత్తయ్యాలేదు గిత్తయ్యాలేదు మీదొడ్డమ్మ" అంది రామనాథం చెవుల కామాటలు మధురంగానే వినిపించినా "మాటలు సరిగా రానీ, ఎప్పుడూ ఒక్కటే వాగుడా" అన్నాడు ఆమె జవాబు చెప్పలేదు అతనూ అంతకన్న మాట్లాడలేదు మాయామర్మమూ ఎరుగని రాణి నిద్రపోయింది ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది రామనాథం ఆలోచిస్తున్నాడు గడచిపోయిన దినచర్యని పునఃస్మరణ చేసుకుంటున్నాడు

రాజేశ్వరి బెంగుళూరులోనే పనిచేస్తోందని తెలిసినప్పటినుంచీ అతనికి ఊపిరాడడంలేదు అందుకే సాయంత్రం మూడింటికే బయలుదేరేడు-బుల్‌బుల్ కంపెనీకి. "రాత్రి కొంచెం ఆలస్యంగా వస్తానేమో. ఒక స్నేహితుడింటికి వెడుతున్నాను" అన్నాడు కామేశ్వరితో ఎలాగో కంపెనీ మేడ సమీపించే సరికీ రామనాథానికి తన కాలేజీ మేడ జ్ఞాపకం వచ్చింది మెట్లెక్కుతూంటే అడుగులు కొంచెం తడబడ్డాయి. పైకెక్కేసరికి ఒక పెద్దహాలు వుంది. అందులో రాజేశ్వరి వున్నట్లులేదు ఒక గుమాస్తాను సమీపించి "యం రాజేశ్వరి అనే ఆవిడ ఎక్కడుంది" అన్నాడు ఆ గుమాస్తా ఎగాదిగా చూసి "ఎవరు మీరు" అన్నాడు రామనాథం తడుముకోకుండా "ఆవిడ పినతండ్రి కొడుకును" అన్నాడు. ఆయన, నాలుగో నెంబరు గదిలోకి వెళ్ళమన్నాడు గదిలో అడుగుపెడుతూ 'రాజేశ్వరీ' అన్నాడు ఆవిడ తెల్లబోతూ చూస్తూంది అతను తడుముకోకుండా "నేను రామనాథాన్ని మీ క్లాసుమేటును" అన్నాడు రాజేశ్వరి చిరునవ్వు నవ్వి "ఓహ్ మీరా! చంపేసేరు ఈ తెల్లటోపీ యేమిటి? ఎవరో యం యల్ ఏ గారనుకున్నాను" అంది అతనూ చిన్నగా నవ్వేడు చేసేపనిలేక రాజేశ్వరి "కూర్చోండి ఎంతకాలానికి కలుసుకున్నాం ఎంతగా మారిపోయారు! ఏమిటి విశేషాలు" అంది రామనాథం "విశేషాలకేం కొదవ రోజురోజూ చెప్పుకుంటుండవచ్చు" అన్నాడు "అన్నట్లు ఎప్పుడొచ్చేరు మీరు" అంది ఆమె "రావడమేమిటి నేనూ ఈ వూళ్ళోనే పనిచేస్తూంటే శంకరపురంలో కూమకాం" అన్నాడు "వెరీగుడ్, రోజూ కలుసుకుంటూండవచ్చునింక అన్నట్లు టీ తెప్పించమన్నారా?" అంది రాజేశ్వరి. "వద్దు పుచ్చుకునే వచ్చేను అలా బయటకుపోదాం మీరింకా ఆఫీసు విడవదలచుకోలేదా" అన్నాడు "దానికేం, నడవండి" అంటూ కాగితాలు సర్దేసింది రాజేశ్వరి. ఇద్దరూ రాజేశ్వరి బసకు బయలుదేరేరు అది విశ్వేశ్వరపురంలో వుంది రామనాథం "బస్సులో పోదా" మంటే-"వొద్దు నేనీ రోడ్డు ప్రక్క పడిగాపుల్లు పడలేను" అంటూ రోడ్డు ప్రక్కనే నడిపిస్తూ పోతూంది రాజేశ్వరి రామనాథం ఆమె పాదాలముందు పడే చీర కుచ్చెళ్లకేసి చూస్తూ నడుస్తున్నాడు ఇంతలో రాజేశ్వరి బస వచ్చింది అది చిన్నదే రెండుగదుల, వంటగది, స్నానాలగది నెలకు ముప్ఫయి రూపాయలద్దె యిస్తుంది రాజేశ్వరి.

అందులో రాజేశ్వరి, తల్లీ, చెల్లెలూ వుంటున్నారు చెల్లెలు స్కూల్లో చదువుకుంటూంది లోనికి రాగానే స్టౌ వెలిగించింది రాజేశ్వరి అతన్ని సమీపించి "మీరు కాఫీ త్రాగుతారా టీయా?" అంది అతను ఖంగారుపడుతూ "ఏదీ వొద్దు" అన్నాడు రాజేశ్వరి చమత్కారంగా చేతులు త్రిప్పుతూ "చెప్పాలి టైము లేదు" అంటే "కాఫీ" అన్నాడతను రామనాథానికి స్వర్గంలో వచ్చి పడినట్లుంది ఇంకెప్పుడూ రాజేశ్వరి బసలోనే వుండిపోతే యెంత బాగుండును?? అతను గోడమీద చిలక్కొయ్యకు తగిలించిన రాజేశ్వరి బ్లౌజు కేస చూస్తున్నాడు ఇంతలో రాజేశ్వరి కాఫీ తెచ్చింది ఇద్దరూ ముఖాముఖిగా కూర్చుని త్రాగేసేరు "సినీమాకి వెడదామా" అంది రాజేశ్వరి "తప్పకుండా" అన్నాడు రామనాథం రాజేశ్వరి డ్రెస్ చేసుకుందుకు ప్రక్కగదిలోకి వెళ్లింది

అతనాలోచిస్తున్నాడు "రాజేశ్వరి నాభార్య అయితే ఎంత సుఖపడేవాడినో? ఆమెకూ, కామేశ్వరికీ ఎంత భేదం? రాజేశ్వరి నడతలో, బట్టల్లో, మాటల్లో ఒక పొందిక వుంది కామేశ్వరి పల్లెటూరిది ఎగ్రతోలుంటే సరా? చదువు సంధ్యలు లేవు ప్రతీదానికీ వాదిస్తుంది నేను కనకనే ఆమెతో పడుతున్నాను నాజీవితమంతా యిలాగ రసహీనంగా గడపవలసిందేనా? " ఇంతలో సుమతి వచ్చి అక్కయ్యగదిలోకి దూసుకుపోయింది రామనాథం భావముద్రకేం భంగం కలగలేదు. "రాజేశ్వరి నెలకు రెండువందలు తెస్తుంది నేను రెండువందలయేభై తెస్తున్నాను గదా! వేన్నీళ్లకు చన్నీళ్లు తోడు ఎంతలో ఈడ్చి పారేద్దుము సంసారాన్ని ఇప్పుడు సంపాదించేవాణ్ని ఒకణ్ణి ఒక్కడి సంపాదన ఏం చాలుతుంది? 'పెట్టల్ని కొట్టా, పొయ్యిలో పెట్టా' భార్య యివి కావాలవి కావాలంటుంది రాణి బట్టలకీ చదువుకీ యివ్వాలిగదా? ఇంటికి మనియార్డరు సమయానికి చేరకపోతే పోస్టులో ఆగ్నేయాస్త్రాలు విడుస్తారు నాన్న" అని ఖేదం పొందేడు ఇంతలో సుభద్రమ్మ లోనికి వచ్చి 'ఎవరు?' అన్నట్లు పరకాయిస్తోంది "నేనండి పిన్నిగారూ! రామనాథాన్ని" అన్నాడు "నువ్వటోయ్ ఎంతగా మారిపోయావు నాయనా, ఆ బట్టతలేమిటి కుర్రతనంలో నే - అయినా అదృష్టచిహ్నంలే" అని సర్దుకుంది తొందరగా అన్నమాటల్ని సుభద్రమ్మ

"చిహ్నమేగాని అదృష్టం మాత్రం లేదు" అని నసిగాడు వస్తుంది తొందర పడకు - ఎందరు పిల్లలిప్పుడు నీకు? అందామె "ఒక్కర్తే ఆడపిల్ల"

"ఏమన్నా మాట కడుతున్నావా అమ్మాయి పెళ్లికి" అంది సుభద్రమ్మ. ఆమాట రామనాథంలో కొంచెం సంచలనం కలిగించింది అతనా సంగతి ఆలోచించలేదింత వరకు కొన్ని క్షణాలక్రితం తన పెళ్లి విషయం ఆలోచించాడు ఇప్పుడు సుభద్రమ్మ ప్రశ్నతో తాను పెద్దవాడినయ్యేనన్నమాట ఆకళింపుకి వచ్చింది ఆవిడ మళ్లీ "ఏదీ మీ ఆవిణ్ని తీసుకొచ్చేవు కాదేం? చక్కని చుక్క అని విన్నాను" అంది భార్య అందం పొగడబడడం గర్వకారణంగా వున్నా, ఆమాట రాజేశ్వరికి వినబడకూడదని అనుకున్నాడు "రేపు తీసుకొస్తాలెండి-ఆదివారం కాదూ?" అన్నాడు ఇంతలో రాజేశ్వరి వచ్చి "లెండి" అంది ఆమె పల్చని గళ్లచీర కట్టుకుంది గళ్ల బాడీ వేసుకుంది ముత్యాల దుద్దులు పెట్టుకుంది ఆవిడని చూడగానే "నేనూ బట్టలు మార్చుకుంటే బాగుండను" అనిపించింది రామనాథానికి అతను లేవబోతూంటే "నేనూ వస్తా" నంది సుమతి అక్కయ్య వద్దంటే, సుమతి "నువ్వెప్పుడూ యింతే నువ్వు చూసిన సినీమాల్లో సగమేనా నేను చూసేనా?" అంది రామనాథమందుకుని "అక్కయ్య కెదురు చెప్పకూడదమ్మాయీ! స్కూల్లో చదువుకునే పిల్లలు సినీమాలు చూడనేకూడ దసలు" అన్నాడు నీతులు బోధిస్తున్న మేష్టరులాగ సుమతి వొళ్ళు మండింది అసలే అక్కయ్యమీద ఉక్రోషం ఉబుకుతుండగా ఈయనొకడు మధ్య!! వెంటనే "అవును-స్కూల్లో చదుకునే పిల్లలు సినీమాలు చూడకూడదు వాళ్ళంతా చావాలికదూ?" అంది రామనాథం వంటిమీద, విశేషించి మూతిమీద కొరడాదెబ్బ తగిలినట్లయింది "నేనెందుకన్నానురా బాబూ! ఈపిల్ల సామాన్యురాలు కాదు" అని తనలో అనుకున్నాడు రాజేశ్వరి చెల్లెల్లాగో సముదాయించి యింటివద్ద వదిలేసింది ఇద్దరూ బయలుదేరారు రామనాథం జట్కాలో పోదామంటే 'వద్దు వొళ్లు హూనం చేసుకుందుకా? నడిచే పోదాం' అంది రాజేశ్వరి తనమాటనంత చులకనగా తోసేసినందుకు కించపొందేడు రామనాథం సినీమా హాలు సమీపించేరు టిక్కెట్లు కొంటానని రామనాథాన్ని ఆపి 'వద్దు మనకి టిక్కెట్లేమిటి? ఈ మేనేజరు మాకంపెనీకి వస్తుంటాడు" అని లోనికి వెళ్లింది రాజేశ్వరి ఒక సూటుధారి బయటకు వచ్చి యిద్దర్నీ తీసుకెళ్లి స్పెషల్ క్లాసులో పడేసేడు అక్కడ ఆట్టేమంది జనంలేరు ముందువరసలో ముగ్గురు స్త్రీలున్నారు ఆట అప్పటికే ఆరంభమయిపోయింది అయినా రామనాథం కాని, రాజేశ్వరి కాని విచారించలేదు సినిమా చూస్తున్నాడో లేదో గాని రామనాథం లోకాభిరామాయణం దంచేస్తున్నాడు ఆమెకూడా తెరమీద బొమ్మలు చూడడాని కంత తహతహ చూపడంలేదు. ఏవేవో కాలేజీ దినాలు, స్నేహితులు, జారిపోయిన అవకాశాలు వ్యంగ్యంగా వాగ్రూపం దాలుస్తున్నాయి రామనాథంనోటంట-రాజేశ్వరికూడా సంభాషణలో యేమంత తీసిపోలేదు రెండు సార్లు కాబోలు ముందు లైనులోని స్త్రీలు వెనుదిరిగి చూస్తే రామనాథం గొంతు తగ్గించుకొన్నాడు మధ్యమధ్య ఆచీకటి వెలుగులో రాజేశ్వరి బుగ్గలకేసి చూశాడు అవి కామేశ్వరి బుగ్గలంత తెల్లగా లేకపోయినా అతన్ని మభ్యపుచ్చుతూనే వున్నాయి. ఆమె చెవునున్న ముత్యాల దుద్దులు చిరునవ్వు నవ్వుతున్నాయి రెండుసారులు తెలిసో తెలీకో అతని చేతులు ఆమె భుజాలకి తగిలేయి ఆమె ముందుకు వంగి పమిట సర్దుకుని కూర్చుంది ఇంటర్వల్ వచ్చింది సోడాల వాడొస్తే యిద్దరూ చెరోటీ తీసుకున్నారు డబ్బు లివ్వడానికి రామనాథం పర్సు తీసే లోపుగా ఆవిడే యిచ్చేసింది సినీమా అయిపోయేక వాళ్లిద్దరూ కొంతసేపు అక్కడే వుండిపోయారు-జనమంతా వెళ్లిపోయేదాకా రాజేశ్వరి సినీమా మానేజరుకు ధన్యవాదా లర్పించింది ఆతర్వాత రామనాథం ఆమె బసదాకా దిగపెడతానన్నాడు బస యింకా ఫర్లాంగుదూరముం

(38-వ పేజీ చూడండి)


# బిడ్డల అజీర్ణమా?

**GRIPELIX** త్రుటిలో వారి కడుపునొప్పి, వాంతి, భేదులు, ఉబ్బరము, జ్వరము, దగ్గు, ఏడ్పులు మొదలగు వాని నెల్ల హరించి, వారికి హాయి, మీకు ఆనందము గూర్చును. ఏమరకండి ఈదివ్యా



గ్రైపెలిక్స్

మృతము, బిడ్డల ఆరోగ్యము కాపాడుచు, బలవంతుల గావించుటలో శ్రేష్ఠమైనది

*Mfrs* Synthetic Medical Products.
Madras 10 — Ongole
*Stockists* Standard Drug & Chemicals
131, Nainiappa Naik St, Madras

# సముద్రం

(12-వ పేజీ తరువాయి)

డగా యేదో చెప్పాలనుకొన్నాడు కాని ధైర్యం చాలలేదు గుమ్మంలో కూర్చున్న సుభద్రమ్మ "ఏం నాయనా రాత్రిపూట యింటిదాకా రావాలా? ఏబండిలోనో పంపెయ్యలేకపోయావూ" అంది "ఫరవాలేదులెండి రేపు ఆదిరమేగా" అన్నాడు రామనాథం

"అయితే మీవాళ్లని తప్పక తీసుకురండి రేపు" అంది రాజేశ్వరి రామనాథం గత్యంతరం లేక "సరే" అన్నాడు ఇంటికి వస్తూ అనుకున్నాడు "మళ్లీ ఎప్పటి సంసారమే"అని దానికి తోడు యింటికి రాగానే భార్యామణి అలక మాట్లాడకుండా ఆ నాలుగు మెతుకులూ వడ్డించి మంచమెక్కింది "రాణి చెప్పినట్లు సినీమాలో నన్నూ రాజేశ్వరినీ చూసి వుంటుంది అంతమాత్రానికే యింత రాద్ధాంతమా? ఈ వేళ లోకువిస్తే రేపు నెత్తెక్కుతుంది ఏడవనీ" అనుకున్నాడు అయినా మనస్సు ఎందుకో కుదుటపడలేదు లేచి కామేశ్వరి వద్దకు వస్తే ఆమె నిద్రపోతూంది

మర్నాడు మధ్యాహ్నం భోజనమయ్యాక భార్యతో అన్నాడు "రాజేశ్వరి నిన్ను తీసుకురమ్మంది వెడదాం తయారవ్వు" అని. కామేశ్వరి "నాకెందుకు మీమీ రహస్యాలలో జోక్యం?"అంది ఆమె మనస్సు మాత్రం "వెళ్లు ఎన్నాళ్ళనుంచో నిన్ను పీడిస్తున్న సందేహాన్ని తీర్చుకో నీమొగుడు వర్ణిస్తున్న ఆ రంభని చూడు" అంటోంది రామనాథం "అదే నీలో లోపం 'యతి' అంటే 'ప్రతి' అంటావు నువ్వు వస్తావని వాళ్ళకి మాట యిచ్చేను రాక తప్పదు" అన్నాడు "కామోసు" ననుకుని కామేశ్వరి "సరే" నంది రాత్రికి వండిపెట్టుకుంది సామాను సర్దుకుంది ముఖం తోముకుని కాటుక పెట్టుకుంది దసరాలకు అన్నగారు పెట్టిన పసుపు సిల్కుచీర కట్టుకుంది దానికి అమరిన కణంగుడ్డ బ్లౌజు వేసుకుంది క్రొత్తగా చేయించుకున్న నెక్లేస్ తగిలించుకుంది ఏనాటిదో పెట్టిలో అడుగున వుంటే తీసి జాస్మిన్ సెంటు పమిటకు రాసుకుంది. రాణికికూడా చక్కని బట్టలు తొడిగింది రామనాథం భార్యముస్తాబు చూసి విస్తుపోయాడు ఆమె నల్లాంటి బట్టలతో చూసి చాలా రోజులయింది "నిజంగా ఈమె సౌందర్యవతి సుభద్రమ్మ చెప్పినట్లు" అనుకున్నాడు ఆ పసుపుచీర రంగుకీ ఆవిడ దేహకాంతికీ భేదం కనబడడంలేదు సొంపను చారెడేసి కళ్లు కాటుక రేఖలతో మిలమిలలాడుతున్నాయి ఇంటికి తాళం వేస్తూ "దంతమౌక్తికరుచి ఎంత తెల్పో కచం బంత నల్పు" అన్న పద్యభాగం పాడుకుంటున్నాడు.

ముగ్గురూ కలిసి రోడ్డుప్రక్కన నడుస్తుంటే ఎందరెందరో వాళ్లకేసి చూస్తున్నారు ఆక్షణంలో కామేశ్వరి భర్తగా ఆమెప్రక్కన నడవడం గర్వకారణంగానే వుందతనికి "జట్కాలో పోదా" మంటే చిన్నపిల్ల రాణి "జనం, జట్కా యెందుకెక్కుతారు" అంది "కాళ్లు లాగుతాయి కనక ఎక్కుతారమ్మా" అన్నాడు తండ్రి "మరైతే గుర్రాలకు కాళ్లు లాగవూ?" అంది రాణి భార్యాభర్తలు నవ్వుకున్నారు కూతురుకి జవాబు చెప్పడం చేతగాక ఆమెను ఎత్తుకుని, ముద్దుపెట్టుకుని దింపేడు రామనాథం

గుమ్మంలో అడుగు పెట్టగానే సుభద్రమ్మ "వచ్చేరా! రండి, రండి ఎంత సంతోషం" అని లోనికి తీసుకువెళ్లింది లేసు లతికిన పరికిణీతో కూర్చున్న రాజేశ్వరి లేచి రెండోగదిలోకి పోయి ఒక మాసిన చీరకట్టుకు వచ్చింది ఆ గదిలో వున్న ఒక్క కుర్చీలోనూ రామనాథం కూర్చున్నాడు వాళ్లంతా మంచాలమీద కూర్చున్నారు కామేశ్వరి కిరుప్రక్కలా రాజేశ్వరీ, ఆమెతల్లీ చేరారు సుభద్రమ్మ రాణిని చేరదీసి "నీపేరెవరు పాపా" అంది "పుష్పా రాణి" అంది పిల్ల ముద్దుగా సుభద్రమ్మ ముచ్చటగా ఆమె బుగ్గలు నిమురుతూ "నాబంగారు తల్లే" అంది రాజేశ్వరి కామేశ్వరి మెడకేసి చూస్తూ,

"ఈనెక్లేసు మీ ఆయన చేయించినదేనా" అంది రామనాథం "నేనేం చేయించలేదు అడపా తడపా నాజేబులు కత్తిరించి ఆవిడే చేయించుకుంది" అన్నాడు కామేశ్వరి భర్తకేసి ఓరగా చూసింది "వేళాకోళానికి వేళా పాళా వుండాలి" అన్నట్లు సుభద్రమ్మ "ఇంతేకదా! ఇంకెవరిజేబులూ కత్తిరించలేదే" అంది అందరూ నవ్వేరు సుభద్రమ్మ కామేశ్వరి నెన్నో ప్రశ్నలడిగింది ఆమె వాటన్నిటికి మర్యాదగా సమాధానాలిచ్చింది రాజేశ్వరి

"మీ రెన్నిక్లాసులు చదువుకున్నారు" అంది రామనాథం వెటకారంగా

"చదువుకుంది చాకలిపద్దులు వ్రాసి చదువగలదు" అన్నాడు కామేశ్వరి కళ్లంట నీళ్లు తిరిగినంత పనయింది తల నేలకేసి కొట్టుకోవా లనిపించింది సుభద్రమ్మ అందుకుని "ఆమాత్రం చాలదుటయ్యా కావలసినది అదృష్టం" అంది

"అవును అదృష్టానికేం కావలిసినంత" అన్నాడతను వేళాకోళంగా. సుభద్రమ్మ మళ్ళీ

"అదృష్టవంతురాలు కనకనే నిన్ను కట్టుకుంది" అంది అతడు సమాధానం చెప్పలేదు ఆవిడ తనను పొగడినందుకు అవ్యక్తంగా కొంచెం గర్వం ఉద్దీపించిందతనిలో కొంతసేపు అందరూ మౌనం వహించారు రాజేశ్వరి అందుకుని,

"ఏమిటంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారు" అంది రామనాథం "ఏమీ లేదు ఈ సంసారం ఒక సముద్రం లాంటిది" అన్నాడు రాణి అడ్డువచ్చి "నిన్న మా మేష్టారు సముద్రం పారం చెప్పేరు" అంది.

"సముద్రంలో ఏం దొరుకుతాయన్నారు" సుభద్రమ్మ. "రత్నాలు దొరుకుతాయి" అంది రాణి

"గులకరాళ్లు దొరకవా?" అన్నాడు తండ్రి

"గులకరాళ్లు మన రేషను బియ్యంలో దొరుకుతాయి" అంది రాణి. అందరూ ఫక్కుమని నవ్వేరు కూతురు నిశితదృష్టికీ, సమయస్ఫూర్తికీ రామనాథం గర్వపడ్డాడు సుభద్రమ్మ మళ్లీ అందుకుని

"అవును బాబూ, రత్నాలు దొరికినా, రాళ్లు దొరికినా సముద్రంలోనే అది

---

(జవాబు)

## ఉత్తరాలు

1 వికటకవి 2 మందారదామం

3 నందసదనం 4 పంచాస్యచాపం

5 జంబీరబీజం 6 తోకమూకతో

7 రంగనగరం

పంపినవారు:
మేలగిరి పెనుగొండ.

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మశి, రాజమండ్రి.

వెతికేవాళ్లనూ గ్రహించేవాళ్లనూ బట్టి వుంటుంది" అంది రామనాథానికి కొంచెం కనువిప్పుకలిగి "కామోసు, నాసంసారంలో యింతకాలం లోటుపాట్లనే చూసుకుంటున్నాను సుఖాన్ని చూరగొనడంలేదు" అనుకున్నాడు మళ్లీ సుభద్రమ్మ "చూడు నాయనా, మీ రిద్దరూ వుండగానే చెబుతున్నాను రేపు మాఘమాసంలో మా రాజేశ్వరి పెళ్లిజరుగుతుంది రాజమండ్రీలో మీరంతా తప్పక రావాలిసుమా!" అంది ఆమాట రామనాథంగుండెలో బాకులా దూసుకుపోయింది రాజేశ్వరి పరాయిసొత్తు అని ఎన్నడూ అతడూహించలేదు తనది కాకపోయినా ఆమె ఎల్లకాలం పెళ్లి లేకుండానే వుండిపోవాలి అని కూడా అతని అంతరంగం కోరుకొనేది అయినా ఆ అదృష్టవంతు డెవరో తెలిసికోవాలని

"పెళ్లికొడుకు దేవూరు?" అన్నాడు

"ఏవూరేమిటి మనవూరే మా యింటి ప్రక్క వుండేవాడు కాదటయ్యా! బుచ్చిరాజని—"

"ఓహో! ఆ బుచ్చిరాజా? లారీలమీద తిరిగే ఆ నల్లటి ”

"అతనే నలుపో, తెలుపో - ఏం, మన అమ్మాయి మాత్రం ఏమంత రంభా, ఊర్వశా?" అంది సుభద్రమ్మ రామనాథం రాజేశ్వరికేసి చూసేడు ఆమె చూపులు శూన్యంలో పెట్టి పరధ్యాన్నంగా వుంది మళ్లీ సుభద్రమ్మ,

"సాంప్రదాయం మంచిది, మడిమాన్యాలున్న కుటుంబం" అంది రామనాథం బుచ్చిరాజును బాగా యెరుగును అతను ధనవంతుడే పితామహ ప్రపితామహులు పుష్కలంగా దాచిపెట్టిన ధనరాసులు మార్చుకుతినడమే అతనిపని ఆమధ్య లారీల వ్యాపారంచేసి, ఈమధ్య ఒక సినీమాహాలు కట్టేందుకు షేర్లు ప్రోగు చేస్తున్నాడు మళ్లీ రాజేశ్వరి వైపే చూస్తున్నాడు రామనాథం తల్లి చెప్పినట్లు నిజంగా ఆమె రంభా కాదు ఊర్వశీ కాదు వయస్సు వేసే ముద్ర లొక్కటొక్కటే ఆమె ముఖంమీద కనబడుతున్నాయి ఆమె కేసి లగ్నమైన దృష్టిని కామేశ్వరికేసి త్రిప్పుకున్నాడు రామనాథం 'ఈమె నిజంగా అందకత్తె ఇంతకాలంనుండీ నేను గ్రహించలేకపోయాను' అనుకున్నాడు ఆ నిశ్శబ్ద వాతావరణం కామేశ్వరిలోనూ సంచలనం కలిగించింది ఇంతకాలం తాను తన భర్త మీదా రాజేశ్వరిమీదాపడ్డ అపోహాలకి సిగ్గు కలిగింది "ఎంత మతిపోయింద నాకు! పాపం, ఏమీ యెరగని ఆయన్ని, పెండ్లి చేసుకోబోతున్న ఆవిడనీ గురించి ఎంత తప్పుగా భావించేను నావన్నీ శుష్కసందేహాలే" అనుకుంది అయినా రామనాథం ఆవిడగొలుసును, ఆవిడ చదువునూ గురించి చులకనగా వాళ్ళ యింట్లో ఆడిన మాటలు ఆవిడ నింకా కొంచెం బాధిస్తూనే వున్నాయి ఇంతలో రామనాథం లేచి, "పోయివస్తాము" అన్నాడు రాజేశ్వరి కామేశ్వరికి బొట్టుపెట్టింది వాళ్లు వీధి గుమ్మం దిగుతూంటే సుభద్రమ్మ కూతుళ్లతో చెబుతూంది "చూసేరా! అందానికి తగిన మర్యాద, మర్యాదకి తగిన మాట పొందిక - ఆవిణ్ణి"

రోడ్డుప్రక్క నడచిపోతూన్నా రామనాథానికి సుభద్రమ్మ తన భార్యను గురించి అన్న ఆఖరిమాటలు పదేపదే తలుపుకు వస్తున్నాయి ఇంతలో ముగ్గురూ జట్కా యెక్కేరు ఇంతవరకూ దారిలో మాట్లాడని రామనాథం భార్యవైపు తిరిగి "ఎలాగుంది వాళ్ళ సంసారం?" అన్నాడు ఆమె జవాబు చెప్పలేదు అకస్మాత్తుగా వచ్చిన కోపంతో "మళ్ళీ నరక కూపంలో పడాలి వెధవ మూతిముడుపులు" అని విసుక్కుంటున్నాడు జట్కాసాయిబు అడ్డంవచ్చి "క్యోఁ బాబూ! బినాకారణ్ ఘుస్సాదిఖాతేహైఁ అమ్మాకే ఊపర్" (కారణ రహితంగా అమ్మమీద కోప్పడతా వెందుకు బాబూ) అన్నాడు రామనాథం తలకొట్టేసి నట్లయింది ఆ జట్కావాడు కూడా ఆమెనే సమర్థిస్తూ తనకు బుద్ధులు నేర్పుతున్నాడు వాడికున్న నిశ్చలత కూడా తనకు లేదు! వాడు తన గుర్రాన్ని కూడా 'ఛలో బేటా!' అంటూ ఆప్యాయంగా పిలిచి పరుగెత్తించుకు పోతున్నాడు తాను మాత్రం తన భార్య మీద, తన అర్ధాంగిమీద, తన గృహలక్ష్మి మీద విసుగుచూపెడుతున్నాడు "పాపం, ఆమె యేం తప్పుచేసింది? ఆమెను గురించి వాళ్లయింట్లో ఎంత చులకనగా మాట్లాడేను నన్నామె పల్లెత్తుమాట అనలేదే ఆమెమీద యెన్నడూ కోపపడకూడదు" అనుకున్నాడు రామనాథం

ఇంట్లో అడుగుపెట్టగానే కామేశ్వరి లైట్లువేసి కాళ్లు కడుక్కొని, బట్టలు మార్చుకొంది దేవునికి దీపంపెట్టింది రాణికి అన్నం తినిపించి, నిద్రపుచ్చింది. ఆ తర్వాత భర్తతో "అన్నానికి లేవచ్చు" నంది భోజనంచేస్తూ రామనాథం "నన్ను క్షమించు నీ మనస్సుకి నొప్పి కలిగించి వుంటాను" అన్నాడు "అన్నం తినండి, తర్వాత చూద్దాం" అంది కామేశ్వరి ముభావంగా అన్నంతిని అతడు ఆరుబయట పడక కుర్చీలో వ్రాలేడు చంద్రుడు పుచ్చపువ్వులా వెలుగుతున్నాడు పైన రామనాథం మనస్సులో కామేశ్వరిమీద అపారమైన ఆపేక్ష కలిగింది సంసారసాగరంలో రత్నాలుకూడా వుంటాయన్న సుభద్రమ్మమాటలు స్ఫురణకు వస్తున్నాయి కామేశ్వరి అన్నంతిని, వంటగది కడుక్కుని తలుపులు వేసుకుని వచ్చింది భర్త కుర్చీ ప్రక్కనే నేలమీద చాప వేసుకుని కూర్చుంది రామనాథం వంగి అద్దాలవంటి ఆమెచెక్కిళ్లు రెండు చేతులలో తీసుకుని ఆమె ముఖం పైకెత్తేడు ఆమె అర్ధనిమీలిత నేత్రాలతో భర్తను చూస్తూంది ఆమె కళ్లల్లో అతనికి మహాసముద్రం గోచరిస్తోంది దాని అడుగున వున్న అమూల్యరత్నాలు ధగధగా మెరుస్తున్నాయి వాటచుట్టూ లక్షలూ కోట్లుగా వున్న గులకరాళ్ల నతడు గణించడం లేదు "ఆహా! నాజీవితంలో నిన్నటి దినానికీ, ఈ దినానికీ ఎంత భేదం" అని నిట్టూర్చాడు పులకరింపులతో తడబడుతూన్న గొంతుకతో "నువ్వు నా భాగ్యరాశివి, నా గృహలక్ష్మివి నన్ను క్షమించవూ" అంటూ వాంఛాపూర్వకంగా ఆమె కళ్లల్లోకి చూసేడు ఆమె ముఖారవిందం ఎట్టి అభ్యంతరమూ చెప్పక అతిన్ని అమృత రసవీధుల్లోకి తీసుకుపోయింది ★


## రు 100 బహుమానం

(గవర్నమెంటు రిజిష్టర్డు)

తెల్ల వెంట్రుకలను అంత మొందించండి రంగులు వాడకండి మా ఆయుర్వేద సువాసన "సెంట్రల్ మోహిని ఆయిల్" 60 ఏళ్లు దాకా నల్లగా ఉంచును ఇది మీ దృష్టినివృద్ధి పరచి తల నొప్పిని కుదుర్చుతుంది కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రూ 2-8-0తో ఒక సీసా (మూడు ఒకసారి 6-8-0) కొనండి. హెచ్చుగ తెల్లబడితె 3-8-0 (మూడు ఒకసారి 9-0-0) తలంతా తెల్లబడితే రు 5 0 0 (మూడు ఒకసారి రు 12) కొనండి ఇది అబద్ధమని ఋజువుచేసిన వారికి రు 100 బహుమానం పూర్ణ విశ్వాసానికి అణన్నర స్టాంపు పంపి గ్యారంటీ తీసుకొనండి

**Bharat Kalyan Aushadhalaya**

Post Bag No 6725, Calcutta (A P)



బోదజ్వరనివారిణి

(FILARIAL CURE) REGD

సర్వవిధబోదలకు అమోఘమైన ఔషధరాజము..................

ధన్వంతరిఔషధాలయము కాకినాడ